విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విలేకరులుగా పనిచేయడానికి ఆహ్వానిస్తున్నాము. సామాజిక దృక్పదం, అవినీతి, అక్రమాలపై అక్షర గళాన్ని వినిపించే దమ్మున్న విలేకరులు 'అక్షర వెలుగు' తెలుగు దిన పత్రికలో పని చేయడానికి ఈ క్రింది మేయిల్ అడ్రస్‌కు వివరాలను పంపండి

Mail: aksharavelugudaily@gmail.com

8985893382

www.aksharavelugu.com

# అక్షర వెలుగు

జనం కోసం - మన అక్షరం

తెలుగు దిన పత్రిక

బుధ వారం

25. 05. 2022

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

సంపుటి - 01, సంచిక-87

పేజీలు - 4 వెల రూ. 5

ఎడిటర్ : గోసుకొండ పృద్విరాజు

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak


## భారత్‌లో ప్రజాస్వామ్యానికి ముప్పు

వ్యవస్థలను అణచివేత దిశగా మోడీ చర్యలు ● ఆర్ఎస్ఎస్,మోడీతో ప్రజాస్వామ్యానికి ముప్పు ● లండన్ పర్యటనలో రాహుల్ విమర్శలు



**లండన్, మే 24 (అక్షర వెలుగు):** ప్రధాని మోదీ విజన్‌లో దేశ ప్రజలు అందరూ ఉండరని.. కొంతమంది మాత్రమే ఆయన దృష్టిలో ఉంటారని, వారి ప్రయోజనాలను మాత్రమే పరిగణిస్తారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థను అణచివేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. లండన్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి భాజపా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని, ఆర్ఎస్ఎస్‌లు భారత్ ప్రజాస్వామ్య

2వ

# దావోస్ సదస్సు

## చర్చలో మంత్రి కెటిఆర్

### ఫేషియల్ రికగ్నేషన్ టెక్నాలజీతో మేలు




**హైదరాబాద్, మే 24 (అక్షర వెలుగు):** ఫేషియల్ రికగ్నిషన్ వల్ల భౌతిక వనరులపై ఆధారపడడం తగ్గిందని, నేరస్తులతో పాటు తప్పిపోయిన వ్యక్తులను గుర్తించడంలో ఈ టెక్నాలజీ వల్ల సమయం తగ్గిందని మంత్రి కెటిఆర్ తెలిపారు. సరైన ఫేషియల్ రికగ్నిషన్ రెగ్యులేటరీ వ్యవస్థతో పోలీసులకు, పౌరులకు అవసరమైన పనులను సులువు చేయవచ్చు అని మంత్రి కేటీఆర్ తన ట్వీట్‌లో అభిప్రాయపడ్డారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఐ ఆన్ ద స్ట్రీట్: మేనేజింగ్ ట్రస్ట్ ఇన్ ద పబ్లిక్ స్క్వేర్ అన్న అంశంపై జరిగిన చర్చలో మంత్రి కేటీఆర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అనుసంధానమైన ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ వాడకంపై ఉన్న సవాళ్ల అంశాన్ని మంత్రి కేటీఆర్ తన మాటల్లో ప్రస్తావించారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ వాడకంపై ప్రజల విశ్వాసాన్ని జయించాల్సి ఉందని ఆయన అన్నారు. ఫేషియల్ డేటా వినియోగం విషయంలో ప్రభుత్వం నిష్పక్షతపాతంగా వ్యవహరిస్తుందని అన్నారు. అవసరం అయితే తప్పా పౌరులపై నిఘా ఉండదన్నారు. పేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగంలో ఉన్న అవరోధాలను

3వ

### దావోస్‌లో అపూర్వ కలయిక

- జగన్‌తో మంత్రి కెటిఆర్ భేటీ
- ఆప్యాయంగా పలకరింపులు



**హైదరాబాద్, మే 24 (అక్షర వెలుగు):** దావోస్‌లో ఏపీ సీఎం జగన్‌తో మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు కోసం దావోస్ వెళ్లిన ఇద్దరు నేతలు... అక్కడ భేటీ అయి సరదాగా పలకరించు కున్నారు. మంత్రి కేటీఆర్ ట్విటర్ వేదికగా ఫొటోలను షేర్ చేశారు. స్విట్జర్లాండ్ దావోస్‌లో ఏపీ సీఎం జగన్‌తో... ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు కోసం ఏపీ ముఖ్యమంత్రి జగన్, మంత్రి కేటీఆర్ దావోస్ వెళ్లారు. తన సోదరుడు జగన్‌తో మంచి సమావేశం జరిగిందని మంత్రి కేటీఆర్ ట్విటర్ వేదికగా తెలిపారు. ఇద్దరు నేతలు సరదాగా పలకరించుకున్నారు. సూటూబూటు ధరించి... ఫొటోలకు పోజులిచ్చారు. పెట్టుబడుల సాధనలో భాగంగా తెలుగు రాష్ట్రాలు పోటాపోటీగా వ్యవహరిస్తున్నాయి. దావోస్ ఆర్థిక సదస్సు వేదికగా.. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల నుంచి పెట్టుబడులు.. సాధించే విషయంలో ఇరువురు

## హెల్త్ సిటీగా వరంగల్ అభివృద్ధి



ఎంజిఎంలో సిటి స్కాన్ ప్రారంభం ■ పేదలకు అందుబాటులోకి కార్పోరేట్ వైద్యం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడి

**వరంగల్, మే 24 (అక్షర వెలుగు):** తెలంగాణలో వైద్యరంగం అద్భుతంగా అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెల్లడించారు. వైద్యానికి సెం కెసిఆర్ ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తూ ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో దేశంలోనే అతిపెద్ద వైద్య కేంద్రంగా వరంగల్ ఎంజీఎంను తీర్చిదిద్దుతామని మంత్రి ఎర్రబెల్లి వెల్లడించారు. ఎంజీఎంలోని క్యాజువాలిటీలో 3 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన సీటీస్కాన్ యంత్రాన్ని ప్రారంభించారు. కొత్త సిటీస్కాన్‌ను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిటీస్కాన్ మిషన్ పనితీరు తదితర వివరాలపై సూపరింటెండెంట్, టెక్నీషియన్స్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో కాసేపు తిరిగిన మంత్రి.. సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన గురించి అధికారులతో చర్చించారు. వరంగల్‌లో.. దేశంలోనే అతిపెద్ద వైద్య కేంద్రంగా మారుతోందన్నారు. మెరుగైన వైద్యం కోసం పేదలు ఆస్తులు,

2వ


### ప్రైవేట్‌కు దీటుగా పాఠశాలల అభివృద్ధి: సత్యవతి



**ఖమ్మం, మే 24 (అక్షర వెలుగు):** తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువు

2వ

### దేశంలో రెండువేలకు దిగువన కేసులు




**న్యూఢిల్లీ, మే 24 (అక్షర వెలుగు):** దేశంలో కరోనా కేసులు భారీగా తగ్గాయి. రెండువేలకు దిగువన నమోదయ్యాయి. కొత్తగా 1,675 కేసులు నమోదు కాగా, మహమ్మారి కారణంగా మరో 31 మంది ప్రాణాలు కోల్పోయారు.

2వ

### పెట్రోల్ పై వ్యాట్ తగ్గించాలి

కెసిఆర్ నిజాయితీ నిరూనించుకోవాలి: బిజెపి




**కరీంనగర్, మే 24 (అక్షర వెలుగు):** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గిస్తూ

3వ

## రేవంత్ బ్లాక్‌మెయిల్ రాజకీయం

- డబ్బులిచ్చి టీపీసీసీ పదవి కొన్నాడు
- ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ మఠాష్
- మంత్రి మల్లారెడ్డి ఘాటు విమర్శలు



**హైదరాబాద్, మే 24 (అక్షర వెలుగు):** టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తీరుపై మంత్రి మల్లారెడ్డి మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ఓ బ్లాక్‌మెయిలర్ అని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ డబ్బులిచ్చి టీ.పీసీసీ పదవి కొన్నారని ఆరోపించారు. రేవంత్ చివరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ను కూడా బ్లాక్‌మెయిల్ చేస్తారన్నారు. రేవంత్‌రెడ్డి

3వ

### నీళ్లు,నిధులు,నియామకాలు పేరుతో దగా: ఈటెల

రాష్ట్రాన్ని అప్పులకుప్పగగా మార్చారన్న విజయశాంతి



**యాదాద్రి, మే 24 (అక్షర వెలుగు):** రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు నియామకాలు వస్తాయను కున్నామని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. కానీ తెలంగాణ ప్రజలు ఆశలు అడియాశలయ్యాయన్నారు. కుల్వ కుంట్ల కుటుంబం అభివృద్ధే తప్ప ప్రజలు బాగుపలేదన్నారు. అభివృద్ధి జరగలేదనడానికి తుర్కపల్లి మండలమే నిదర్శనమని ఆయన చెప్పారు. రైతులు వరి

3వ

## ప్రతిజిల్లాలో మెడికల్ కళాశాల

- పేదలకు అందుబాటులో సర్కారీ వైద్యం
- అన్ని రకాల పరీక్షల కోసం టి డయాగ్నోస్టిక్స్
- సిద్దిపేటలో ప్రారంభించిన మంత్రి హరీష్ రావు



**సిద్దిపేట, మే 24 (అక్షర వెలుగు):** దేశంలోనే ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం కేవలం తెలంగాణ మాత్రమేనని మంత్రి హరీష్ రావు అన్నారు. పేదలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వాసుపత్రుల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తెలంగాణ డయాగ్నొస్టిక్ రేడియాలజీ హబ్‌ను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు పెంచే కార్యక్రమంలో భాగంగా సీఎం కేసీఆర్ ఆలోచన

3వ

## పర్యావరణ పరిరక్షణకు సీఎం కేసీఆర్ పెద్దపీట

- కాలుష్యనియంత్రణ చర్యలు పక్కాగా అమలు కావాలి
- బయో వ్యర్థాల నిర్వీర్యంతో కాలుష్యం తగ్గింపు
- ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి




**హైదరాబాద్, మే 24 (అక్షర వెలుగు):** జీవ వ్యర్థాల వల్ల జరిగే అనర్థాల నుంచి ప్రజలు, ఇతర జీవరాసులను రక్షించేందుకు నిబంధనలు కఠినంగా అమలు చేయాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యావరణ

3వ

### పాక్‌లోనే తలదాచుకుంటున్న దావూద్

అండర్‌వరల్డ్ డాన్‌పై ఈడీ వెల్లడి



**ముంబై, మే 24 (అక్షర వెలుగు):** అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహిం పాకిస్తాన్‌లోని కరాచీలో నివసిస్తున్నాడని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పేర్కొంది. దావూద్ ఇబ్రహింతో ముడిపడివున్న మనీల్యాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా దావూద్ మేనల్లుడు అలీషా పార్కర్ ఈ విషయాన్ని చెప్పాడని వెల్లడించింది. దావూద్ ఇబ్రహిం సోదరి హసీనా పార్కర్ కొడుకే అలీషా. అయితే దావూద్‌తో తాను టచ్‌లో లేనని అలీషా చెప్పాడని ఇటీవలే ముంబై కోర్టులో సమర్పించిన చార్జిషీటులో పేర్కొంది. చార్జిషీటు ప్రకారం... దావూద్ ఇబ్రహిం భార్య మెహజాబిన్ ఈద్(పండుగ) లాంటి సందర్భాల్లో పార్కర్ కుటుంబ

2వ

### హనుమాన్ పేరుతో రాజకీయాలా !

దేవుడు కూడా క్షమించడు: సంజయ్



**కరీంనగర్, మే 24 (అక్షర వెలుగు):** రాజకీయాల కోసం జై హనుమాన్ అంటే.. దేవుడు క్షమించడని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పరోక్షంగా ఎమ్మెల్సీ కవితపై సెటైర్లు వేశారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... రామమందిర నిర్మాణానికి అనుకులమో లేదో అయ్యా, బిడ్డ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ వల్లే.. తాను హిందువును అని ప్రతి ఒక్కరూ చెప్పుకుంటున్నారన్నారు. కేసీఆర్ ఇచ్చిన చెక్కులు చెల్లుతాయో లేదో అని పంజాబ్ రైతులకు అనుమానం ఉందని తెలిపారు. ఫామ్ హౌస్ నుంచి కేసీఆర్ బయటకు రావడమే అతిపెద్ద సంచలనమని వ్యాఖ్యానించారు. దేశ యాత్రలతో కేసీఆర్ సాధించింది ఏమీ లేదని బండి సంజయ్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో బుధవారం ఏక్తాయాత్ర జరుగుతుందని అన్నారు.

### తెలంగాణ బిజెపి నుంచి ఒకరికి రాజ్యసభ?

పరిశీలిస్తున్న బిజెపి హైకమాండ్



**హైదరాబాద్, మే 24 (అక్షర వెలుగు):** తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర బిజెపి బంపరాఫర్ ప్రకటించినట్లు సమాచారం. పార్టీ బలోపేతంపై హైకమాండ్ సీరియస్ ఫోకస్ పెట్టింది. తెలంగాణ నుంచి రాజ్యసభకు ఒకరికి అవకాశం లభించనుంది. ఉత్తరాది రాష్ట్రాల కోటా నుంచి ఒకరిని ఎంపిక చేస్తారని సమాచారం. పరిశీలనలో మురళీధర్‌రావు, గరికపాటి మోహన్‌రావు, విజయశాంతి పేర్లున్నట్టు తెలుస్తోంది. నామినేషన్లకు తుది గడువు ఈ నెల 30 వరకూ ఉంది. ఈ ముగ్గురిలో అదృష్టం ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకూ తెలంగాణలో బీజేపీ నుంచి నేరుగా రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన వారెవరూ లేరు. ఒకవేళ ఈ ముగ్గురిలో ఎవరైనా ఎన్నికైతే వీరే ప్రథమం అవుతారు.

### సాంకేతిక లోపంతో నిలిచి పోయిన మెట్రో రైలు

**హైదరాబాద్, మే 24 (అక్షర వెలుగు):** మూసారాంబాగ్ స్టేషన్ లో సాంకేతిక లోపం కారణంగా మెట్రో రైలు నిలిచిపోయింది. ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వెళ్తున్న రైలులో మూసారాంబాగ్ స్టేషన్ వద్ద సాంకేతిక లోపం తలెత్తడంతో అధికారులు నిలిపివేశారు. రైలు నిలిచిపోవడంతో మెట్రోరైళ్ల రాకపోకల్లో తీవ్ర ఆలస్యం నెలకొంది. దీంతో కొన్ని మెట్రోస్టేషన్లలో ప్రయాణికులు వేచి ఉన్నారు. ఆ తర్వాత సమస్య క్లియర్ చేయడంతో యథావిధిగా మెట్రో సేవలు కొనసాగుతున్నాయి. ఆలస్యం కావడంతో మెట్రో రైళ్లన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి.



### రాష్ట్రానికి వర్షసూచన



**హైదరాబాద్, మే 24 (అక్షర వెలుగు):** రాష్ట్రానికి రానున్న మూడ్రోజులు వర్ష సూచన చేసింది వాతావరణశాఖ. ఇవాళ, రేపు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పశ్చిమ దిశ నుంచి తెలంగాణ వైపు బలమైన గాలులు వీస్తున్నాయని పేర్కొన్నారు. అప్పటికప్పుడు ఏర్పడుతున్న క్యుములోనింబస్ మేఘాల వల్ల కొన్ని గంటల వ్యవధిలోనే భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలు పడే అవకాశం ఉందని ప్రకటించారు. పొలాల్లో పనులకు వెళ్లే రైతులు, రైతు కూలీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిడుగులు పడే ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు చెట్ల కిందకు వెళ్లవద్దన్నారు. వర్షాలకు సంబంధించి అధికారులు ఇప్పటికే ఎల్లో అలర్ట్ కూడా జారీ చేశారు.

### సెంట్రల్ బ్యాంక్‌లో అగ్నిప్రమాదం



**హైదరాబాద్, మే 24 (అక్షర వెలుగు):** సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అత్తాపూర్ బ్రాంచ్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. మంటలతో దట్టమైన పొగలు వచ్చాయి. పొగను గమనించిన పలువురు స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని రెండు ÷రిరజన్ల సహాయంతో మంటలను ఆర్పివేశారు. అయితే, నష్టానికి సంబంధించిన వివరాలు తెలియరాలేదు.

### ప్రమాదంలో గాయపడ్డ ములుగు డిపిఆర్‌వో

**ములుగు, మే 24 (అక్షర వెలుగు):** ములుగు డీఆర్‌వో ప్రేమలత రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విధులకు హాజరయ్యేందుకు మంగళవారం హనుమకొండ నుంచి ములుగుకు వస్తుండగా ఆమె ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురయింది. ములుగు జిల్లా కేంద్రం పరిధిలో ప్రేమ్‌నగర్ వద్ద వడ్లలోడు ట్రాక్టర్ ఒక్కసారిగా యూ టర్న్ తీసుకోవడంతో వెనుక వస్తున్న కారు ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈసంఘటలో డీపీఆర్‌వో ఎడమ చేయి విరిగింది. ములుగు ఏరియా వైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం ఆమెను వరంగల్ కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

### మృతురాలి పార్థివ దేహానికి నివాళులర్పించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



**ములుగు, మే 24 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలోని జగ్గన్నగూడెం గ్రామానికి చెందిన నిరుపేద మృతురాలి దహన సంస్కారాల కోసం సాయం అందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటారు ములుగు మండలం జగ్గన్నగూడెం గ్రామానికి చెందిన దోబె అనిత మంగళవారం అనారోగ్యంతో మరణించారు మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు నిరుపేద కుటుంబం కావడంతో కనీసం దహన సంస్కారాలు చేసే స్థోమత లేదు వీరి కుటుంబ పరిస్థితిని గ్రామస్థులు తస్లీమాకు సమాచారం అందించారు విషయం తెలుసుకున్న తస్లీమా వెళ్ళి మృతురాలి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ ద్వారా దహన సంస్కారాల నిమిత్తం సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు

## కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో మజ్జిగ, అరటి పండ్లు పంపిణీ చేసిన ములుగు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అల్లెం అప్పయ్య



**ములుగు, మే 24 (అక్షర వెలుగు):** జిల్లా కేంద్రంలోని ప్రాథమిక కేంద్రంలోని రోగులకు మరియు ఎండ తీవ్రతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణీకులు మరియు ప్రజలకు కిసాన్ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ మజ్జిగ మరియు అరటి పళ్ళు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి అల్లెం అప్పయ్య గారు విచ్చేసి ఎండ తీవ్రతతో బాధపడుతున్న ప్రజలకు చల్లని మజ్జిగ మరియు అరటి కాయలు అందించారు ఈ సందర్భంగా అల్లెం అప్పయ్య గారు మాట్లాడుతూ ఎండ తీవ్రతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు చల్లని మజ్జిగ అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ గొల్లపెల్లి రాజేందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని అన్నారు ఇలాంటి సేవ కార్యక్రమాలు ఇంకా మరెన్నో చేయాలని కోరుకుంటున్న అని అన్నారు ఈ వేసవి కాలంలో ప్రజలు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటి రామకృష్ణారెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు హట్కర్ స్వామి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు పోలేబొయిన సృజన గోవిందరావుపేట మండల మహిళ అధ్యక్షురాలు పడిగ పార్వతి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మారజోజు జయమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు

# కొత్త యూనిట్లను ప్రోత్సహించండి

### జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



**కరీంనగర్, మే 24 (అక్షర్ వెలుగు):** దళితబంధు లబ్దిదారులకు ఒకే విధమైన యూనిట్లను కాకుండా కొత్త యూనిట్లపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. జిల్లాలోని కరీంనగర్, హుజురాబాద్, చోప్పదండి మరియు మానకొండూర్ నియోజక వర్గాలలో క్లస్టర్ వారిగా దళితబంధు యూనిట్ల పంపిణిపై మంగళవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ సమీక్షించారు. ఈ సదర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితబంధు లబ్దిదారులు కొన్ని రకాల యూనిట్లపై మాత్రమే ఎక్కువగా మక్కువ చూపుతున్నారని, కొత్త యూనిట్లపై దృష్టి సారించడం లేదని, జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలోని క్లస్టర్ అధికారులు లబ్దిదారులకు యూనిట్లను గురించి వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. లబ్దిదారుల ఎంపికలో అలస్యం కాకూడదని, మంజారు చేసిన యూనిట్ల కొనుగోలు కొరకు నిధుల జారిలో అలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రూప్ యూనిట్ల పై అధికారులు దృష్టిని సారించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, జట్పి సిఈఓ ప్రియాంక, డిఆర్డిఓ పిడి శ్రీలతా రెడ్డి, పిడి మెప్మా రవీందర్, మున్సిపల్ కమీషనర్లు, యంపిడిఓ లు, క్లస్టర్ అధికారులు పాల్గొన్నారు.

# రెండు వారాల్లో ధాన్యం సేకరణ పూర్తి: గంగుల



కరీంనగర్,మే 24(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో ధాన్యం సేకరణ రెండు వారాల్లో పూర్తవుతుందని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ధాన్యం సేకరణ తీరుపై ఆయన మాట్లాడుతూ... జూన్ 10లోగా ధాన్యం సేకరణ మొత్తం పూర్తవుతుందని చెప్పారు. ఇప్పటి వరకు 30 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని మంత్రి ప్రకటించారు. అకాల వర్షాలకు తడిసిన దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు చేసినా... ధాన్యం కొనుగోళ్లు కొనసాగిస్తామని గంగుల స్పష్టం చేశారు. కేసీఆర్ ఆదేశాల మేరకు చివరి గింజ వరకు కొంటామని, రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని సూచించారు.

# రేవంత్ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం

### ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్, మే 24 (అక్షర వెలుగు):** రెడ్డి కులానికి సంబంధించి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ప్రతి రెడ్డికి 10ఎకరాలు ఉన్నప్పుడే రాజ్యం, రాజకీయం రెడ్ల చేతుల్లో ఉంటుందని రేవంత్ అన్నారు. రెడ్లను నమ్ముకున్న వాళ్లు ఎవరూ మోసపోలేదని.. పార్టీలు గెలవాలంటే రెడ్లకే పార్టీల పగ్గాలు అప్పజెప్పాలని వ్యాఖ్యానించారు. కులాలపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తాను ఏకీభవించడం లేదని ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. రెడ్లకు, వెలమలకు ఎటువంటి విభేదాలు లేవన్న ఆయన.. చొక్కారావు, పీవీ నరసింహా రావు వంటి నేతలు కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కృషి చేశారన్నారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని మహేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్న ఆయన.. కాంగ్రెస్ చరిత్ర తెలియని వాళ్లు ఏదో మాట్లాడితే వాటిని పార్టీ వ్యాఖ్యలుగా భావించొద్దని కోరారు. కాకతీయ సామ్రాజ్యం లో ప్రతాప రుద్రుడు వచ్చాక రెడ్డి సామంత రాజులను పక్కన పెట్టి వెలమలైన పద్మనాయకులను దగ్గరికి తీశాడని అందుకే కాకతీయ సామ్రాజ్యం కూలిపోయిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రెడ్లకు, వెలమలకు పొసగదన్న రేవంత్ కామెంట్స్ పై ఇప్పటికే పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మల్లారెడ్డి అక్రమార్కుడు

### డబ్బులిచ్చి మంత్రి పదవి తెచ్చుకుండు: శ్రీధర్

**మేడ్చల్, మే 24 (అక్షర వెలుగు):** నిబంధనలకు విరుద్ధంగా కాలేజీలు నడుపుతున్న మంత్రి మల్లారెడ్డి సవాళ్లు విసరడం సిగ్గుచేటని మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ విమర్శించారు. రూల్స్‌కి విరుద్ధంగా కాలేజీలు నడుపుతున్నాడని, నిబంధనలకు విరుద్ధంగా జవహర్ నగర్‌లో ఆసుపత్రి నిర్మించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిని అరేయ్.. తురేయ్.. అంటూ తప్పుడు వ్యాఖ్యలు చేస్తే మేడ్చల్‌లో తిరగనివ్వమని హెచ్చరించారు. పార్టీ అధికార ప్రతినిధి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. డబ్బులు ఇస్తేనే మల్లారెడ్డికి మంత్రి పదవి వచ్చిందని ఆరోపించారు. కెసిఆర్‌కు కప్పం కడుతున్నమాట వాస్తవమా కాదా చెప్పాలన్నారు. తన కాలేజీలో ఒక్క పేద విద్యార్థిని అయిన చదివించాడా అని ప్రశ్నించారు.

# బిజెపి 2కోట్ల ఉద్యోగాల హామీ మోసం

### శిక్షణ పొందుతున్న వారికి మెటీరియల్ అందచేత

### కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి ఎర్రబెల్లి



**మహబూబాబాద్, మే 24 (అక్షర వెలుగు):** ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. ఇకముందు ఇస్తారన్న ఆశ కూడా లేదని మంత్రి అన్నారు. ఎర్రబెల్లి ట్రస్ట్ అధ్వర్యంలో తొర్రూరులో నిరుద్యోగులకు నిర్వహిస్తున్న ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ శిబిరంలో మెటీరియల్ పంపిణీ చేసి మాట్లాడారు. నిరుద్యోగుల కోసం తెలంగాణ ప్రభుత్వం భారీగా నోటిఫికేషన్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే లక్ష్యా 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం. తాజాగా 85 వేల ఉద్యోగాల భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. గత కొన్నేండ్లుగా ఉషా దయాకర్ రావు అధ్వర్యంలో ఎర్రబెల్లి ట్రస్ట్ సేవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, అంబులెన్స్ లు వంటివి ఎన్నో చేశాం. అలాగే ఇప్పుడు ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నాం. ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

# ఆరోగ్యమంత్రిపై అవినీతి ఆరోపణలు

### వెంటనే కేబినేట్ నుంచి తొలగించిన సిఎం మాన్

**ఛండీగఢ్, మే 24 (అక్షర వెలుగు):** అవినీతి ఆరోపణలపై తన మంత్రవర్గ సహచరునిపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ వేటు వేశారు. ఆరోగ్య శాఖ మంత్రి విజయ్ సింగ్లాను మంత్రి పదవి నుంచి తొలగించారు. మంత్రి అవినీతికి పాల్పడినట్టు బలమైన ఆధారాలు కనుగొనడంతో సీఎం ఈ చర్య తీసుకున్నారు. వివిధ కాంట్రాక్టులపై అధికారుల నుంచి 1 శాతం కమిషన్‌ను వసూలు చేసేవారని మంత్రిపై ఆరోపణలు వచ్చాయి. సింగ్లాపై వచ్చిన ఫిర్యాదులతో ఆయనను పదవి నుంచి తొలగించినట్టు మాన్ చెప్పారు. ఒక్క శాతం అవినీతిని కూడా తాము సహించేది లేదని అన్నారు. ప్రజలు ఎన్నో అంచనాలతో ఆమ్ ఆద్మీ పార్టీకి పట్టం కట్టారని, ఆ అంచనాలను నిలబెట్టుకోవడం తమ బాధ్యతని ఆయన వివరించారు. 2015లోనూ అవినీతి ఆరోపణలు వచ్చిన ఒక మంత్రిని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆ పదవి నుంచి తొలగించారు. అవినీతిని కూకటివేళ్లతో పెకిలించి వేయాలని కేజ్రీవాల్ తమ వద్ద వాగ్దానం తీసుకున్నారని, తామంతా ఆయన సైనికులమని మీడియాతో మాన్ చెప్పారు.

# పర్యావరణ పరిరక్షణకు సీఎం కేసీఆర్ పెద్దపీట

(మొదటి పేజి తరువాయి) పరిరక్షణకు సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, సీఎం ఆశయానికి అనుగుణంగా కాలుష్య నియంత్రణకు అధికారులు పనిచేయాలన్నారు. పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు. మంగళవారం అరణ్య భవన్‌లో జల, వాయు, శబ్ద కాలుష్య నియంత్రణ- నివారణ, బయో మెడికల్ వేస్టేజ్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం, ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ, నదీ జలాల కాలుష్య నియంత్రకు తీసుకుంటున్న చర్యలపై మంత్రి కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని రకాల కాలుష్య కారకాలు, నియంత్రణకు పీసీబీ తీసుకుంటున్న చర్యలను పీసీబీ సభ్య కార్యదర్శి నీతూకుమారి ప్రసాద్ మంత్రికి వివరించారు. దేశంలోనే తొలి సారిగా తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బయోవ్యర్థాలను తరలించే వాహనాలను జీపీఎస్‌తో అనుసంధానం చేసినట్లు వివరించారు. తెలంగాణలో 11 కామన్ బయోమెడికల్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ కేంద్రాల్లో జీవ వైద్య (బయో మెడికల్) వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేస్తున్నామని వెల్లడించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..పరిశ్రమల నుంచి వ్యర్థ జలాల శుద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎ÷-లాంట్ల నిర్వహణ, పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని, కాలుష్యకారక పరిశ్రమల పట్ల కఠినంగా వ్యవహరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పర్యావరణాన్ని కాపాడేలా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జూలై 2022 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై నిషేధం అమలు కానుందని నగరాలు, పట్టణాల్లో కాలుష్యం, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న మురుగునీటి శుద్ధి ప్లాంట్లలో ఘన, ద్రవరూప వ్యర్థాలను శాస్త్రీయంగా శుద్ధి చేయాలని, కొత్తగా మరికొన్ని ఎస్‌టిపిలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. దానికి అనుగుణంగా డీపీఆర్ తయారు చేయాలన్నారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, నీటిపారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) మురళీధర్,సీఈ రఘు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పునః ప్రారంభం నాటికి కనీస మౌలిక వసతులు కల్పించాలి

### కార్యక్రమంలో మాట్లాడుతున్న పృధ్వి పత్రిక ఎడిటర్ పగడాల నాగయ్య



**దేవరకొండ, మే 24 (అక్షర వెలుగు):** ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం లో ఎంపిక చేసిన మొదటి విడత పాఠశాలలు నేటికీ శంకుస్థాపనల దగ్గరనే వున్నవని విద్యా ఉద్యమ కమిటీ సమన్వయ కర్త ఎర్ర శివరాజ్ అన్నారు. దేవరకొండ లోని గ్రామ్యా స్వచ్ఛంద సంస్థ కార్యాలయం లో నిర్వహించిన డివిజన్ స్థాయి తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాల లను ఎంపిక చేసి జూన్ పాఠశాలల ప్రారంభంనాటికి యుద్ధప్రాతిపదికన మౌలిక వసతులు కల్పించాలని, జూన్ 2 నుండి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే బడి బాటలో చదువుకు దూరమైన పిల్లలను తిరిగి బడిలో చేర్పించాలని, చదువు లో వెనుక బడిన పిల్లలకు వచ్చే విద్యాసంవత్సరం మొదటి 3 నెలలు బ్రిడ్జి కోర్సు ద్వారా తరగతి వారి సామర్ధ్యాలు నేర్పాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యావుద్యమ కమిటీ చైర్మన్ పగడాల నాగయ్య మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ బడిలో చేరిన సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని, ఆ పిల్లలు తిరిగి ప్రైవేట్ బడికి వెళ్లకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో భరోసా కల్పించి ప్రభుత్వ బడిలో కొనసాగేలా చూడాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యాహ్నం భోజనం నిర్వహణ చార్జీలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఆర్ పి ఎఫ్ కో కన్వీనర్ మెరుగు పెద్దయ్య యాదవ్, కమిటీ వైస్ చైర్మన్ జి చంద్రకళ, యల్లయ్య, రాము, మీన, నాగరాజు, ఎస్ ఎం సి చైర్మన్‌లు, తల్లిదండ్రులు, గ్రామ్య సంస్థ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ బ్లాక్‌మెయిల్ రాజకీయం

(మొదటి పేజి తరువాయి) దుర్మార్గుడని.. బట్టేబాజ్ అంటూ మంత్రి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్‌ది రచ్చబండ కాదని.. లుచ్చాబండ అంటూ దుయ్యబట్టారు. రేవంత్ ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ మటాష్ అవుతుందన్నారు. నేను ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చా. టీడీపీలో ఉన్నప్పుడు రేవంత్‌తో అనేక ఇబ్బందులు పడ్డా. టీడీపీలో ఉన్నప్పుడు నన్ను కూడా రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశాడు. నా కాలేజీలు మూసివేయిస్తానని బెదిరించాడు. మల్కాజ్‌గిరి సీటు రాకుండా అడ్డుకునేందుకు యత్నించాడు. చంద్రబాబుకు వాస్తవాలన్నీ చెప్పి సీటు తెచ్చుకుని..గెలిచా అని మంత్రి మల్లారెడ్డి చెప్పుకొచ్చారు. రచ్చబండ పేరుతో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే వివేక్ విమర్శించారు. టీపీసీసీ చీఫ్ హోదాలో చిల్లర రాజకీయాలు మానాలని హితవు పలికారు. టీపీసీసీ అంటే చీటర్స్ కమిటీగా మారిందన్నారు. కాంగ్రెస్ డిక్లరేషన్ కాగితాలకే పరిమితమైందన్నారు. డిక్లరేషన్‌ను కాంగ్రెస్ నాయకులే నమ్మడం లేదని వివేక్ పేర్కొన్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని టీఆర్ఎస్ నేత దానం నాగేందర్ విమర్శించారు. అభివృద్ధి రేవంత్‌కు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. రేవంత్ పగటి కలలు కంటున్నారని విమర్శించారు. రెడ్డిల చేతిలో అధికారం ఉండాలన్న రేవంత్ వ్యాఖ్యలపై భట్టి, వీహెచ్ ఇతర నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రేవంత్ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని దానం నాగేందర్ పేర్కొన్నారు. తెలంగాణ డెవలప్‌మెంట్ బోర్డ్ పెట్టాలని ఆనాడే తాము కోరామన్నారు. హైదరాబాద్‌కు సుంకిశాల నీళ్లు తేవాలంటే పట్టించు కోలేదన్నారు. ఇప్పుడు రేవంత్ వచ్చి ఏం చేస్తారని ప్రశ్నించారు. పార్థ సారథి రెడ్డి మార్కెట్ రేట్ ప్రకారమే రెమిడెసివర్ ఇచ్చారన్నారు. ఆయన అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని.. అలాంటి వ్యక్తి మీద జగ్గారెడ్డి బురద జల్లడం సరికాదని దానం నాగేందర్ హితవు

# పెట్రోల్‌పై వ్యాట్ తగ్గించాలి

(మొదటి పేజి తరువాయి) సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా వ్యాట్ తగ్గించాలన్నారు. ప్రధానమంత్రి మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. దీనివల్ల లక్ష కోట్ల అదనపు భారం పడుతున్నా పేదలను ఆదుకోవాలనే లక్ష్యంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వ్యాట్ పేరుతో దోచుకుంటోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్‌ను తగ్గిస్తే రాష్ట్రంలో లీటరు పెట్రోల్ 80 రూపాయలకు అందించవచ్చని, కేసీఆర్ మాత్రం ఆ పనిచేయకుండా ప్రజలపై భారం మోపుతూ కేంద్రంపై నెపాన్ని నెట్టడం సిగ్గుచేటన్నారు. రైతులను,నిరుద్యోగులను పట్టించుకోని కేసీఆర్ మాత్రం సంచలనం సృష్టిస్తానంటూ ప్రగల్భాలు పలుకుతూ ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారన్నారు. పత్రికల్లో, టీవీల్లో హెడ్ లైన్ల కోసమే కేసీఆర్ సంచలనం చేస్తానంటున్నారేతప్ప ఆయన చేసేదేమి లేదన్నారు. కేసీఆర్‌ను ఇతర రాష్ట్రాల నేతలు జోకర్‌లా చూస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఉద్యోగులకు సక్రమంగా జీతాలిచ్చే పరిస్థితి కూడా లేదని, పేదలకు పెన్షన్లు కూడా సరిగా ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది రైతులు, ఆర్టీసీ కార్మికులు, నిరుద్యోగులు, ఉద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిదంగా తెలంగాణలో 27 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, అయినా ఏనాడూ ఒక్క కుటుంబాన్ని కూడా పరామర్శించకుండా ఏ ఒక్క కుటుంబానికి నయాపైసా సాయం చేయని కేసీఆర్ పంజాబ్ వెళ్లి అక్కడి రైతులకు సాయం చేయడం సిగ్గుచేటన్నారు.

## నీళ్లు,నిధులు,నియామకాలు పేరుతో దగా: ఈటెల

(మొదటి పేజి తరువాయి) వేయద్దని హుకుం జారీ చేసిన ఏకైక సీఎం కేసీఆరే అన్నారు. తరుగు పేరుతో రైతులను ఆగం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. దేశంలో ఎక్కువ మద్యం అమ్మకాలు జరిగేది రాష్ట్రంలోనేనని చెప్పారు. ఇక్కడి రైతులను గాలికొదిలేసి పంజాబ్ రైతులకు సాయం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రైతుల చావులు కేసీఆర్‌కు కనిపిస్తేలేవా? అని ప్రశ్నించారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఇదిలావుంటే తెలంగాణ ఏర్పడే నాటికి మిగులు రాష్ట్రాన్ని కాస్తా కేసీఆర్ ఇప్పుడు అప్పులమయంగా మార్చేశారని బీజేపీ నాయకురాలు విజయశాంతి ఆరోపించారు. అప్పు పుట్టకపోతే ప్రభుత్వం ముందుకు కదల్లేని పరిస్థితి నెలకొందన్నారు. రిజర్వ్ బ్యాంకు నుంచి రూపాయి అప్పు పుట్టే అవకాశం లేదన్నారు. 'మూడు రాష్ట్రాలకు మాత్రమే రూ.8,500 కోట్ల మేర రుణాలు ఇవ్వడానికి రిజర్వు బ్యాంకు మొగ్గు చూపింది. అందులో తెలంగాణ పేరు లేదు. ఇప్పటికే రెండు దఫాలుగా ఏప్రిల్‌లో రూ.3 వేల కోట్లు, ఈ నెల 2న రూ.3 వేల కోట్లు అప్పు తీసుకోలేకపోయిన తెలంగాణ.. కనీసం మే 17న రూ.2 వేల కోట్లు తీసుకునే అవకాశం లభిస్తుందని ఆశలు పెట్టుకుంది. కానీ, రిజర్వుబ్యాంకు చేతులెత్తేయడంతో తెలంగాణలో జూన్ రెండో వారానికల్లా ఇవ్వాల్సిన రైతుబంధు ఆలస్యం అవుతుంది. రైతుబంధు కోసం రూ.7,600 కోట్లు అవసరమవుతుంది. ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు సమకూర్చుకోవడం ప్రస్తుత పరిస్థితుల్లో కష్టమే.. ఇప్పటికే రైతు బంధు చెల్లింపు ఆలస్యమవుతోంది. 2018లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు మే నెలలోనే చెక్కులు పంపిణీ చేశారు. ఆ తర్వాత నుంచి జాప్యం జరుగుతూ వస్తోంది. ఈసారి కూడా మే నెలలో ఇవ్వడం కష్టమే. రాజపక్సలాగే కేసీఆర్ కూడా పదవి నుంచి దిగిపోతేనే తెలంగాణ బాగుపడుతుంది. ఈ పరిస్థితుల్లో కూడా కేటీఆర్ పాల్గొన్న ప్రతీ కార్యక్రమంలోనూ తెలంగాణ సూపర్, బంపర్ అంటూ డబ్బా కొట్టుకోవడం కామన్ అయింది. అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని నాశనం చేసింది చాలక... గప్పాలు పోవడం కేసీఆర్ సర్కార్‌కే చెల్లింది. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తప్పక గుణపాఠం చెబుతారని విజయశాంతి పేర్కొన్నారు.

## దావోస్ సదస్సులో జరిగిన చర్చలో మంత్రి కెటిఆర్

(మొదటి పేజి తరువాయి) అధిగమించేందుకు ప్రభుత్వ వ్యవస్థల మధ్య ఉన్న నియంత్రిత అధికారాలను గుర్తించాలన్నారు. పార్లమెంటరీ పద్ధతిలో ఆ ప్రభుత్వ సంస్థలకు చాలా పారదర్శకంగా అధికారాలను అప్పగించాలన్న అభిప్రాయాన్ని మంత్రి కేటీఆర్ వ్యక్తం చేశారు.






# చలన చిత్రం




## ఎఫ్-3లో పూజా హెగ్డేపై పాట విడుదల

భారీ అంచనాలతోనే వస్తున్న చిత్రం 'ఎఫ్3' చిత్రంలో వెంకటేష్, వరుణ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటించగా అనీల్ రావిపూడి దర్శకత్వం వహించాడు. 2019లో సంక్రాంతి కానుకగా విడుదలై భారీ విజయాన్ని సాధించిన 'ఎఫ్2' చిత్రానికి సీక్వెల్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. ఈ చిత్రంపై మొదటి నుంచే ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఇటీవలే విడుదలైన ట్రైలర్ మరింత అంచనాలను పెంచింది. కామెడీ ఎంట్టంల్గ÷నర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం మే27న విడుదల కానుంది. ఈ క్రమంలో చిత్ర బృందం తరచూ ఏదో ఒక అప్‌డేట్‌తో ప్రేక్షకుల అటెన్షన్‌ను తిప్పుకుంటుంది. తాజాగా ఈ చిత్రంలోని స్పెషల్ సాంగ్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. 'లైఫ్ అంటే ఇట్టా ఉండాలా' అంటూ సాగే వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. 1.20 నిమిషాల నిడివిగల ఈ వీడియో సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. పూజాహెగ్డే ఈ స్పెషల్ సాంగ్‌లో నర్తించింది. దేవీ శ్రీ ప్రసాద్ స్వర పరిచిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించగా, రాహుల్ సిప్లీగంజ్, గీతా మాధురి ఆలపించారు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వరా క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్‌లు నిర్మించారు. వెంకీ, వరుణ్‌లకు జోడీగా తమన్నా, మెహరిన్‌లు కథానాయికలుగా నటించారు. సునీల్, సోనాల్‌చౌహన్‌లు కీలకపాత్రల్లో నటించారు.



## శేఖర్ సినిమాకు అసలునిర్మాతను నేనే

### మీడియా సమావేశంలో సుధాకర్ రెడ్డి

యాంగ్రీమ్యాన్ రాజశేఖర్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం 'శేఖర్'. శుక్రవారం విడుదలైన ఈ చిత్రం మొదటి షో నుంచి పాజిటీవ్ టాక్‌ను తెచ్చుకుంది. అయితే చిత్రం విడుదలైన మూడవ రోజే సినిమా ప్రదర్శనను ఆపివేయాలని సిటీ సివిల్ కోర్టు ఆదేశాలను జారి చేసినట్లు వార్తలు వచ్చాయి. ÷నాన్షియర్ పరంధామ రెడ్డి తనకు ఇవ్వాల్సిన డబ్బులు జీవిత, రాజశేఖర్ ఇవ్వలేరని పరందామ కోర్టును ఆశ్రయించిగా.. కోర్డు ఈయనకు ఇవ్వాల్సిన డబ్బులను డిపాజిట్ చేయాలని జీవిత, రాజశేఖర్ దంపతులకు గడువు పెట్టిన విషయం తెలిసిందే. అయితే తాజాగా న్యాయస్థానం శేఖర్ బృందానికి అనుకూలంగా స్పందించింది. కోర్టు శేఖర్ ప్రదర్శనను ఆపివేయాలని ఎప్పుడు చెప్పలేదని పేర్కొంది. దీనిపై శేఖర్ నిర్మాత సుధాకర్ రెడ్డి మిడియా సమావేశంలో మాట్లాడుతూ 'శేఖర్ సినిమాకు అన్యాయం చేశారని, లీగల్ డ్యాక్యుమెంట్లన్ని తన వద్దే ఉన్నాయని పేర్కొన్నాడు. ఈ చిత్రానికి శివాని, శివాత్మికలు నిర్మాతలు కారని.. కేవలం వారి పేర్లు మాత్రమే ఉంటాయిని వెల్లడించాడు. సినిమాను ఆపేయాలని కోర్టు ఎక్కడా చెప్పలేదని, డిజిటల్ ప్రొవైడర్స్ ఆపేయడం వల్లే సినిమా ఆగిపోయిందని చెప్పాడు. శేఖర్ సినిమాను డిజిటల్ ప్రొవైడర్లు చంపేశారు. ÷నాన్షియర్ పరంధామ రెడ్డిపై పరువునష్టం దావా వేస్తానని.. తనకు కలిగిన నష్టాన్ని పరంధామయ్య ఇస్తాడా డిజిటల్ ప్రొవైడర్లు ఇస్తాడా? అని అడిగాడు. అంతేకాకుండా జీవితరాజశేఖర్ వల్ల తనకు ఎలాంటి నష్టం కలగలేదని చెప్పుకొచ్చాడు.

## 200కోట్ల కలెక్షన్లు రాబట్టిన సర్కారువారి పాట




రెండున్నరేళ్ళ తర్వాత మహేష్ 'సర్కారు వారి' పాటతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మే12న విడులైన ఈ చిత్రం పాజిటీవ్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ దగ్గర భారీ కలెక్షన్లను రాబడుతుంది. మహేష్ కెరీర్‌లో ఈ చిత్రం బిగెస్ట్ ఓపెనింగ్స్ సాధించింది. 'సర్కారువారి పాట' చిత్రం టాలీవుడ్‌లో బెంచ్ మార్కును సెట్ చేసింది. రీజినల్ చిత్రాలలో వేగంగా రూ.200 కోట్ల క్లబ్‌లో అడుగుపెట్టిన సినిమాగా సర్కారు వారి పాట రికార్డు క్రియేట్ చేసింది. విడుదలైన 12 రోజుల్లోనే ఈ స్థాయి కలెక్షన్లను సాధించడమంటే విశేషం అనే చెప్పాలి. ఇదే జోరు కొనసాగిస్తే మరో రెండు, మూడు రోజుల్లోనే ఈ చిత్రం బ్రేక్ ఈవెన్‌ను సాధించి లాభాల్లోకి వస్తుందని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో సముద్రఖని ప్రతినాయకుడి పాత్రలో నటించాడు. 14రీల్స్ ఎంట్టంల్గ÷నమెంట్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లతో కలిసి మహేష్ స్వీయ నిర్మాణంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ప్రస్తుతం మహేష్, త్రివిక్రమ్ సినిమాకు సిద్ధమౌవుతున్నాడు. అతడు, ఖలేజా వంటి కల్ట్ క్లాసిక్స్ తరువాత వీళ్ళకాంబోలో మూడో చిత్రం తెరకెక్కనుండటంతో ప్రేక్షకులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఇదివరకే పూజాకార్యక్రమాలు జరుపుకున్న ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ జూన్‌లో ప్రారంభంకానుంది. అయితే ఈ సినిమా టైటిల్‌పై టాలీవుడ్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయట. ఈ చిత్రానికి 'పార్థు', 'అర్జునుడు' అనే టైటిల్స్‌ను పరిశీలనలో ఉంచినట్లు తెలుస్తుంది. ఈ చిత్రం యాక్షన్ నేపథ్యంలో తెరకెక్కుతుందని టాక్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తుంది. హారికా హాసిని క్రియేషన్స్ పతాకంపై చినబాబు నిర్మిస్తున్నాడు.




## ఎన్టీఆర్ సరసన సాయిపల్లవి

### కొరటాల ఎంపిక చేశారన్న ప్రచారం

దక్షిణాది టాలెంటెడ్ బ్యూటీస్‌లో సాయిపల్లవి ముందు వరుసలో ఉంటుంది. అందమైన అభినయం, అభినయానికి తగ్గ అందం ఆమె ప్రత్యేకత. ఎలాంటి పాత్రనైనా అవలీలగా పోషించగలిగే సత్తా కలిగిన ఆమె.. తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో నటించి మెప్పించింది. అయితే టాలీవుడ్ లో ఆమె ఇంతవరకూ మీడియమ్ రేంజ్ హీరోల సరసనే కథానాయికగా మెరిసింది. టాప్ స్టార్స్ తో రొమాన్స్ చేయనేలేదు. ఇప్పుడు దానికి సమయం ఆసన్నమైంది అని తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ÷ాయిపల్లవి కథానాయికగా ఖాయమైందనే వార్తలొస్తున్నాయి. యంగ్ టైగర్ యన్టీఆర్ 30వ చిత్రంగా, కొరటాల శివ దర్శకత్వంలో త్వరలోనే సెట్స్ పైకి వెళ్ళనున్న చిత్రానికి ఇంతవరకూ హీరోయిన్ సెట్ అవలేదు. చాలా మంది లిస్ట్ లో ఉన్నప్పటికీ.. ఎవర్గూ÷నైలైజ్ కాలేదు. అయితే ఈ సినిమా కథాంశం ప్రకారం కథానాయికగా సాయిపల్లవి అయితే బెటరని దర్శకుడు కొరటాల భావిస్తున్నారట. ÷ాయిపల్లవి సైతం యన్టీఆర్ తో రొమాన్స్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని టాక్. త్వరలోనే ఈ విషయమై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానుంది. నిజానికి ఈ సినిమాలో హీరోయిన్ ను యన్టీఆర్ పుట్టినరోజు నాడే రివీల్ చేయాలనుకున్నారు. కానీ అప్పటికింకా సాయిపల్లవి ఎంపిక పూర్తవలేదు. సినిమా ఫస్ట్ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. పాన్ ఇండియా చిత్రంగా రాబోతున్న ఈ సినిమా టేకింగ్, మేకింగ్ విషయంలోనూ చాలా కేర్ తీసుకోనున్నారు. దానికి తగ్గట్టుగానే ఈ సినిమాలోని నటీనటుల పెర్ఫార్మెన్స్‌ను ఓ రేంజ్ లో ఉండాలనుకుంటున్నారట. అందుకే కథానాయికగా సాయిపల్లవిని ఎంపిక చేశారని తెలుస్తోంది. జూలైలో సెట్స్ పైకి వెళ్ళబోతున్న ఈ సినిమాలో సాయిపల్లవి ఏ తరహా పాత్ర పోషిస్తుందో చూడాలి.



## శంకర్ సినిమాలో రామ్‌చరణ్ త్రిపాత్రాభినయం



### చిత్రసీమలో వైరల్‌గా మారిన టాక్

మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్ శంకర్ దర్శకత్వంలో, దిల్ రాజు నిర్మాణంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇప్పటికే పలు షెడ్యూల్స్ పూర్తి చేసుకొన్న ఈ సినిమా ఇటీవల వైజాగ్ షెడ్యూల్‌ను ప్రారంభించింది. పాన్ ఇండియా స్థాయిలో బహుభాషల్లో విడుదల కాబోతున్న ఈ సినిమాకి సంబంధించిన పలు వార్తలు అభిమానుల్ని తెగ ఊరిస్తున్నాయి. నిన్న మొన్నటి వరకూ ఆర్‌సి15లో రామ్ చరణ్ ద్విపాత్రాభియం చేస్తున్నట్టు వార్తలు రాగా.. తాజాగా ఇందులో చెర్రీ త్రిపాత్రాభినయం చేయబోతున్నట్టు టాక్స్ వినిపిస్తున్నాయి. అంతేకాకుండా.. వాటిలో ఒక పాత్ర పూర్తి నెగెటివ్ గా ఉంటుందని తెలుస్తోంది. ాజా సమాచారం ప్రకారం ఆర్‌సి15లో రామ్‌చరణ్ తండ్రి, ఇద్దరు కొడుకులుగా నటిస్తున్నాడట. కొడుకుల్లో ఒకరిని గ్రే షేడ్ పాత్రగా మలిచారని తెలుస్తోంది. ఆ ఇద్దరిలో ఒకరు విలన్ కాగా, తండ్రి పాత్ర సివిల్ సర్వెంట్ అని టాక్. ఇక నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర సినిమాకే హైలైట్‌గా నిలిచిపోతుందని సమాచారం. ఒక కొడుకు విలన్ గా మారడానికి బలమైన కారణం కూడా ఉంటుందట. సాధారణంగా శంకర్ చిత్రాల్లో విలన్ పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉంటుంది. కొన్ని చిత్రాల్లో హీరో కన్నా విలన్‌నే పవర్ ఫుల్ గా చూపించారు శంకర్. సో దీన్ని బట్టి.. చరణ్ నుంచి వీలైనంత ఎక్కువగా వివిధ కోణాల్లో నటనను శంకర్ రాబడతారని దీన్ని బట్టి అర్థమవుతోంది. తండ్రి చిరంజీవి తన కెరీర్ లో 'ముగ్గురు మొనగాళ్ళు' చిత్రంలో త్రిపాత్రాభినయం చేసిన సంగతి తెలిసిందే. అందులో ముగ్గురూ అన్నదమ్ములే. చిన్నప్పుడు విడిపోయిన ఆ సోదరులు పెద్దయ్యాకా ఎలా కలుస్తారు అన్నదే సినిమా కథాంశం. ఈ సినిమా అప్పట్లో యావరేజ్ హిట్ గా నిలిచింది. అయితే అందులోని చిరు అభినయానికి అభిమానులు ఫిదా అయ్యారు. ఇప్పుడు చెర్రీ కూడా తన తండ్రి బాటలో త్రిపాత్రాభినయం చేయడం విశేషంగా మారింది. మరి నిజంగానే ఆర్‌సి15 లో చరణ్ త్రిపాత్రాభినయం చేస్తాడేమో చూడాలి.

## కొడుకు గ్రాడ్యుయేషన్ డేకు పవన్ కళ్యాణ్

### మాజీ భార్య రేణూదేశాయ్ కూడా హాజరు



ఒకే ఫ్రేమ్‌లో పవన్ కళ్యాణ్, రేణు దేశాయ్, అఖీరా, ఆద్యలు కనిపించడంతో ఆయన ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. రేణు దేశాయ్‌కి పవన్ ఎప్పుడో విడాకులు ఇచ్చేసిన సంగతి తెలిసిందే. అనంతరం వీరు విడివిడిగా ఉంటున్నారు. పిల్లలు అకీరా, ఆద్యలు మాత్రమే రేణు దగ్గరనే ఉంటున్నారు. పవన్ కళ్యాణ్.. అటు రాజకీయాలు, ఇటు సినిమాలు చేస్తూ... బిజీ బిజీగా గడుపుతున్నారు. తనకు సంబంధించిన విషయాలు రేణు దేశాయ్ సోషల్ మీడియాలో పంచుకుంటుంటారు. తాజాగా.. వీరందరూ కలిసి ఉన్న ఓ ఫొటోను ఇన్ స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. నా కొడుకు అప్పుడే పెద్దవాడైపోయాడు.. ఇక సొంతకాళ్ల మీద నిలబడాలి అంటూ క్యాప్షన్ పెట్టారు. వీరు కలవడానికి ఓ కారణం ఉంది. అకిరా నందన్.. ఓ ఇంటర్నేషనల్ స్కూల్ లో చదువుతున్నాడు. స్కూల్ లో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పవన్ హాజరయ్యారు. రేణు దేశాయ్ కూడా ఈ కార్యక్రమానికి వచ్చారు. ఈ సందర్భంగా ఫొటో దిగారు. ఈ ఫొటో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. ఎన్ని పనులు ఉన్నా.. పిల్లల కోసం పట్టింపులను పక్కకు పెట్టేస్తారని దీనిని బట్టి తెలుస్తోంది. అకీరా నందన్, ఆద్యలను పవన్ కళ్యాణ్ అప్పుడప్పుడు కలుస్తుంటారు. మెగాస్టార్ ఇంట్లో జరిగే ఫంక్షన్ లకు అకీరా, ఆద్యలు హాజరవుతుంటారు. తాజాగా అకీరా చదువుతున్న స్కూల్లో గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పవన్ హైలెట్ గా నిలిచారు. ఆయనతో కలిసి పలువురు ఫొటోలు దిగారు. రేణు దేశాయ్ పోస్టు చేసిన ఫొటోకు నెటిజన్లు స్పందిస్తున్నారు. చదువులో మంచి స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నట్లు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com